నీటి సంఘాల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల

నోటిఫికేషన్ విడుదల చేస్తున్న అధికారులు

ప్రజాశక్తి - కె.గంగవరం

నీటి సంఘాలు ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను మండల రెవెన్యూ అధికారి ఎన్నికల రిటర్నింగ్ అధికారి బండి మృత్యుంజయ రావు బుధవారం విడుదల చేశారు. ఈనెల 14 నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమై 18న ముగుస్తుంది. నీటి సంఘాలు ఎన్నికలు 15,16 తేదీల్లో నిర్వహించనున్నారు. ఎన్నికల అధికారి, ఇరిగేషన్ ఎఇ బివి.సుబ్రహ్మణ్యం ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. మండల లో గల కోటిపల్లి, కె.గంగవరం, కూళ్ల, దంగేరు, ఎర్ర పోతవరం, ,మొత్తం ఆరు నీటి సంఘాలు ఉన్నాయని తహశీల్దార్ తెలిపారు.

ఎట్టకేలకు ఎన్నికలు

- 14న సాగునీటి సంఘాలకు,
- 17న డిస్ట్రిబ్యూషన్ కమిటీలకు
- తాజాగా నోటిఫికేషన్ విడుదల

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

వాయిదా పెడుతూ వస్తున్న సాగునీటి సహకార సంఘాల ఎన్నికలను ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం జరిపిస్తోంది. ఈనెల 14న వీటికి ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధ పడింది. 2014లో టిడిపి ప్రభుత్వ హయాంలో ఈ రెండు సంఘాలకు ఎన్నికలు జరిగాయి. తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ఈ సంఘాలను పూర్తిగా విస్మరించింది. వాస్తవానికి ఎన్నికలు జరపాలని చూసినా రెండు సార్లు వాయిదా పడుతూ వచ్చాయి.

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 401 నీటి సంఘాలు ఉన్నాయి. గోదావరి డెల్టా సిస్టం (మేజర్) కింద 144, ఏలేరు ప్రాజెక్టు (మేజర్) కింద 25, తొర్రిగెడ్డ ఎత్తిపోతల పథకం (మీడియం) కింద 4, పంపా జలాశయం (మీడియం) కింద 6, సుబ్బారెడ్డి సాగర్ ప్రాజెక్టు (మీడియం) కింద ఆరు, మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్స్ కింద 216 నీటి సంఘాలు ఉన్నాయి. వీటి పరిధిలో డిస్ట్రిబ్యూటరీ కమిటీలు 30, ప్రాజెక్టు కమిటీలు ఐదు ఏర్పాటు చేశారు. వీటన్నింటికీ ఎన్నికలు జరుగనున్నాయి.

నోటిఫికేషన్ విడుదల

ఈనెల 11న నోటిఫికేషన్ విడుదల చేశారు. 14న సాగినీటి సంఘాల ఎన్నికలు జరుగుతాయి. ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ఆయా తహశీల్దార్, ఎంపిడిఒ, నీటిపారుదల శాఖ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయాల వద్ద నోటీసు బోర్డుల్లో నోటిఫికేషన్‌ను ప్రకటించారు. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం సాగునీటి సంఘాలకు రెండు అంచెల్లో ఎన్నికలు జరుగుతాయి. 14న సాగునీటి సంఘాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులను, డిసెంబర్ 17న డిస్ట్రిబ్యూషన్ కమిటీకు ఎన్నికలు జరుగుతాయి. చిన్న నీటి పారుదలకు సంబంధించి ఒక్కొక్క సంఘంలో ఆరుగురు సభ్యులు, మధ్యతరహాకు సంబంధించి ఒక్కొక్క సంఘంలో 12 మంది సభ్యులు ఉంటారు.

పదేళ్ల తర్వాత

సాగునీటి సంఘాల బలోపేతానికి 2014లో టిడిపి ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించింది. సాగునీటి వనరులకు ఇబ్బందులు లేకుండా ఉన్నాయి. ఖరీఫ్, రబీ సీజన్లలో కాలువల్లో గుర్రపు డెక్క, పూడిక తీత వంటి పనులు చేపట్టేవారు. వర్షా కాలంలో చెరువులు, కాలువలకు గండ్లు పడకుండా చూసేవారు. ఒకవేళ గండ్లు పడినా తక్షణం పూడ్చి వేసేలా సాగునీటి సంఘాలు చర్యలు తీసుకునేవి. అయితే 2019 తర్వాత వైసిపి ప్రభుత్వం సాగునీటి సంఘాలను పూర్తిగా విస్మరించింది. రెండు మూడుసార్లు ఎన్నికలు నిర్వహించాలని చూసినప్పటికీ అంతగా శ్రద్ధ కనబరచలేదు. 2020 ఆగస్టులో సాగునీటి సంఘాలను రద్దు చేసింది. సంఘాల చైర్మన్ల స్థానంలో డిఇలను ఇన్‌ఛార్జిలుగా నియమించింది. దీంతో సాగునీటి సంఘాలు పూర్తిగా నిస్తేజంగా మారడంతో ఆ వ్యవస్థపై పర్యవేక్షణ కరువైందనే ఆరోపణలు పెద్ద ఎత్తున వెలువెత్తాయి. ఫలితంగా వర్షాల సమయంలో జిల్లాలో పలు చెరువులు, సాగునీటికి కాలువలకు గండ్లు పడ్డాయి. కాలువల్లో పూడికతీత పనులు చేపట్టకపోవడంతో పొలాలకు సాగునీరు అందని పరిస్థితి దాపురించిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ వచ్చారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం సాగునీటి సంఘాల ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో తమ సమస్యలు పరిష్కారం అవుతాయని రైతులంతా ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

మూడు సార్లు వాయిదా

తొలుత అక్టోబర్ 16న నిర్వహించాలని భావించారు. వివిధ కారణాలతో అప్పట్లో వాయిదా వేశారు. స్వయాన ఆ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ప్రకటించినప్పటికీ ఎన్నికలు జరపలేదు. ఆ తర్వాత అదే నెల 21న నిర్వహించాలని భావించి నోటిఫికేషన్ కూడా విడుదల చేశారు. 21 నుంచి 31 మధ్యలో ప్రాదేశిక నియోజకవర్గాలను ఖరారు చేస్తారని తెలిపారు. మరోసారి నవంబర్ 21న ఎన్నిక ఉంటుందని ప్రకటించారు. కానీ మరోసారి వాయిదా పడింది. చివరకు ఈనెల 14న ఎట్టకేలకు ఎన్నికల నిర్వహణకు కూటమి ప్రభుత్వం సిద్ధపడింది.

రైతుల సమస్యలు గాలికి

నీటిపారుదల వ్యవస్థ పర్యవేక్షణలో సాగునీటి సంఘాలు కీలకంగా వ్యవహరించేవి. చెరువులు, కాలువల్లో పూడికతీత, తూముల నిర్మాణం, ఆధునీకరణ పనులు, పొలాలు ముంపునకు గురికాకుండా చూడడం వంటివి ఈ సంఘాలు చేసేవి. రూ.5 లక్షల్లోపు పనులను సంఘాలే నామినేషన్ పద్ధతిలో చేయించేవి. పదేళ్లుగా నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో చిన్న సమస్యల పరిష్కారానికి సైతం అధికారులపైనే ఆధారపడాల్సి వచ్చింది. ఇరిగేషన్ శాఖాధికారులకు బాధ్యతలు అప్పగించడంతో ప్రతి పనికి వారే అంచనాలు రూపొందించి టెండర్లు పిలిచేవారు. దీనివల్ల పనుల్లో తీవ్ర జాప్యం చోటు చేసుకుంటోంది. సాగునీటి సంఘాలు లేకపోవడం వల్ల పంటకాలువలను పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. పంటకాలువలు పూడుకు పోవడంతో శివారు భూములకు ఏటా సాగునీటి కొరత తప్పట్లేదు. వర్షాలు వస్తే బోదెలు పూడుకు పోవడంతో నీరు దిగక పంటలను కోల్పోవాల్సిన పరిస్థితి. ప్రస్తుతం నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించడంతో రైతుల్లో హర్షం వ్యక్తం అవుతుంది.

'స్వర్ణాంధ్ర' వేడుకలపై జెసి సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న జెసి టి.నిషాంతి

ప్రజాశక్తి - అమలాపురం

విజయవాడలో ఈ నెల -13న నిర్వహించే స్వర్ణాంధ్ర ఎ2047 విజన్ డాక్యుమెంట్ వేడుకలపై జెసి టి.నిషాంతి జిల్లా స్థాయి అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. జెసి మాట్లాడుతూ ప్రజలకు మంచి భవిష్యత్తు సాధనే లక్ష్యంగా రూపొం దించిన స్వర్ణాంధ్ర ఎ2047 విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ కార్యక్రమసభకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఏడు నియో జకవర్గాల నుండి ఏడు బస్సులను ఏర్పాటు చేసి సుమారు 350 మందిని ఆవిష్కరణ వేడుకలకు తరలించనున్నట్లు తెలిపారు. ఈనెల 13న విజయవాడలోనిని ఇందిరాగాంధీ స్టేడియం లో స్వర్ణాంధ్ర ఎ2047 డాక్యు మెంట్ను సిఎం చంద్రబాబు నాయుడు ఆవిష్కరిస్తారన్నారు. కార్యక్రమానికి అంబేద్కర్ కోనసీమ జిల్లా నుంచి జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ తరపున డ్వాక్రా మహిళలను 75 మందిని, జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం తరపున 50 మందిని, మత్స్య శాఖ నుంచి 25 మందిని, వ్యవసాయ శాఖ నుంచి 40 మందిని, ఉద్యాన శాఖ నుంచి 40 మందిని, విద్య అకాడమిక్ విభాగం నుండి 50 మందిని, వైద్య ఆరోగ్య శాఖ నుంచి 20 మం ది ఆరోగ్య సహాయకులను జిల్లా పరిశ్రమల కేంద్రం నుంచి 15 మందిని తరలించినట్లు తెలిపారు ఏడు బస్సుల కు ఇన్చార్జిలను సమన్వయ అధికారులను నియమి స్తామన్నారు. ఏ నియోజకవర్గంలో ఎక్కడ బస్సును ఉంచుతారో ఆ యొక్క లొకేషన్ను మొబైల్ ద్వారా పంపిస్తా మన్నారు. జిల్లా స్థాయి అధికారులు తమ తమ శాఖల నుంచి తరలించే వారి వివరాలను నియోజక వర్గాల వారీగా ఫోన్ నెంబర్ తో సహా వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ డాక్టర్ బి. శివ శంకర్ ప్రసాద్, డ్వామా పీడీ వి.మధుసూదన్, కలెక్టరేట్ ఎఒ కె.కాశీ విశ్వేశ్వర రావు, పరిశ్రమల కేంద్రం ఎడి శివరాం ప్రసాద్, సిపిఒ వెంకటేశ్వర్లు డిఎంహెచ్ఒ డాక్టర్ ఎం.దుర్గారావు దొర, ఆర్‌టిసి, విద్యాశాఖ అధికా రులు, డిఎస్‌పి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కళాశాల అభివృద్ధికి కృషి : ఎంఎల్ఎ బండారు

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఎల్ఎ బండారు

ప్రజాశక్తి - కొత్తపేట

కొత్తపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు తెలిపారు. బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో ఎంఎల్ఎ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కళాశాల వసతుల కల్పన, సమస్యల గురించి ఎంఎల్ఎకు వివరించారు. ఈ మేరకు తక్షణమే స్పందించిన ఎంఎల్ఎ విద్యుత్ శాఖ ఉన్నతాధికారులను పిలిపించి 3 ఫేస్ విద్యుత్తు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాలుర, బాలికల మరుగుదొడ్లకు సంబంధించిన పనులను త్వరితగతిన చేస్తామని తెలిపారు. నీటి సరఫరా కోసం ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం చేపట్టేలా కృషి చేస్తామని చెప్పారు. సమీక్ష అనంతరం క్లాస్ రూమ్ కి వెళ్లి విద్యార్థులను కలుసుకున్న ఎంఎల్ఎ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మహిళా విద్యార్థులు సైకిల్ స్టాండ్ కావాలని కోరడంతో తక్షణమే ప్రత్యామ్నాయ మార్గం చూపించారు. అలాగే వర్షాకాలంలో శ్లాబ్ లీకవడంతో నీరు చేరుతుందని విద్యార్థులు చెప్పడంతో లీకు సమస్యను పరిష్కరించేందుకు పైన శ్లాబ్ వేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమం లో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు, వాసంశెట్టి సత్యనారాయణ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పరామర్శిస్తున్న ఇన్‌ఛార్జి సూర్యప్రకాష్, నాయకులు

ఎంపిపి కుటుంబ సభ్యులకు సూర్యప్రకాష్ పరామర్శ

ప్రజాశక్తి - రామచంద్రపురం

రామచంద్రపురం మండల పరిషత్ అధ్యక్షులు అంబటి భవాని కుటుంబ సభ్యులను వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పిల్లి సూర్యప్రకాష్ బుధవారం పరామర్శించారు. మంగళవారం ఎంపిపి అంబటి భవాని నాయనమ్మ అంబటి జానకమ్మ మృతి చెందింది. ఆమె కుటుంబ సభ్యులు సర్పంచ్ తుకారాం, సోదరుడు నెహ్రూ లను పిల్లి సూర్యప్రకాష్ పరామర్శించి సంతాపం తెలిపారు. వైసిపి ఎస్‌సి నాయకులు దండాల వెంకటరమణ తల్లి ఇటీవల మరణించింది. వెంకటరమణ కుటుంబ సభ్యులను పిల్లి సూర్యప్రకాష్ పరామర్శించి సంతాపం తెలిపారు. ఆయన వెంట మాజీ ఎపిఐడిసి డైరెక్టర్ వాసంశెట్టి శ్యామ్, మాజీ ఎంపిటిసి సభ్యుడు దడాల రవికుమార్, దళిత నాయకులు గుబ్బల శ్రీనివాస్, సాదే రాజేష్, వెంటపల్లి రామకృష్ణ, గునిపె దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇబ్బందులు లేకుండా ఇసుక ఎగుమతులు

కూలీలతో మాట్లాడుతున్న ఆర్‌డిఒ శీకర్

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఇసుక ఎగుమతులు చేయాలని కొత్తపేట ఆర్‌డిఒ శ్రీకర్ గుత్తేదారులను ఆదేశించారు. బుధవారం మండల కేంద్రం ఆత్రేయపురం ఇసుక స్టాక్ పాయింట్‌ను ఆర్‌డిఒ పరిశీలించారు. ప్రతి రోజూ ఎంతమేర ఇసుక ఎగుమతులు జరుగుతున్నాయి ఇబ్బందులు ఏమైన ఉన్నాయా అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సర్వర్ సరిగ్గా పనిచేయకపోవడంతో ఆన్లైన్ స్కాన్ అవ్వకపోవడంతో డబ్బులు జమ కావట్లేదు అంటూ దీంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని లారీల డ్రైవర్లు ఆర్‌డిఒకు తెలిపారు. రోజుల తరబడి ఇసుక కోసం ఉండవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. అలాగే ప్రతిరోజు ఉపాధి కల్పించాలంటూ కూలీలు ఆర్‌డిఒ మొరపెట్టుకున్నారు. దీంతో ఆర్‌డిఒ గుత్తేదారులు ప్రతిరోజూ కూలీలకు ఉపాధి కల్పించాలని ఆదేశించారు. ఆయన వెంట తహశీల్దార్ టి.రాజేశ్వరరావు, విఆర్‌ఒలు ఉన్నారు.

పలు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు

పామర్రులో నిర్వహించిన సదస్సులో పాల్గొన్న ఆర్‌డిఒ అఖిల

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలోని పలు గ్రామాల్లో బుధవారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. అధికారులు పాల్గొని రైతుల నుంచి అర్జీలు స్వీకరించారు.

రామచంద్రపురం: గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులు సద్వినియోగం చేసుకోవాలని రామచంద్రపురం ఆర్‌డిఒ దేవరకొండ అఖిల పిలుపునిచ్చారు. పామర్రు గ్రామంలో బుధవారం నిర్వహించిన గ్రామసభకు ఆర్‌డిఒ అఖిల హాజరయ్యారు. ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతూ రీ సర్వే గ్రామ సభల్లో వచ్చిన అర్జీలు, సిసిఆర్సి కార్డులు, అన్ని రకాల భూ సమస్యలు పరిష్కరిస్తామన్నారు. రామచంద్రపురం డివిజన్ పరిధిలో బుధవారం నిర్వహించిన గ్రామ సభల్లో రామచంద్రపురం మండలంలో 14, కె..గంగవరం మండలంలో 26, కపిలేశ్వరపురం మండలంలో 7, రాయవరం మండ లంలో 14 మొత్తం 61 దరఖాస్తులు వచ్చినట్టు వివరించారు. కార్యక్రమంలో ఎడి అగ్రికల్చర్ మండల స్పెషల్ ఆఫీసర్ ఎవి.రంగారావు, తహశీల్దారు బండి.మృత్యుంజయరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం:** భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తుందని తహశీల్దార్ పి.చిన్నారావు అన్నారు. వల్లూరు పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచి దాసి మీనా కుమారి ఈశ్వరరావు అధ్యక్షతన జరిగిన రెవెన్యూ గ్రామసభ నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి, డిఎల్ డిఒ కామేశ్వరరావు, తహశీల్దార్ పి.చిన్నారావు తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు:** నగరంలో సర్పంచ్ వ్యాలెం రమణకుమారి అధ్యక్షతన బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ॒ తహశీల్దార్ వైవి.సుబ్రహ్మణ్యాచార్యులు, మండల ప్రత్యేక అధికారి పి.గన్నవరం ఎడిఎ ఎస్‌జెవి.రామ్మోహన్రావు తదితర అధికారులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్:** ఎ.వేమవరం లో బుధవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యల సత్వర పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ కిషోర్ బాబు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ వరలక్ష్మి, విఆర్‌ఒలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మహాగర్జన విజయవంతానికి పిలుపు

రావులపాలెంలో మాట్లాడుతున్న మాలమహానాడు నేతలు

ప్రజాశక్తి - యంత్రాంగం

గుంటూరులో ఈ నెల 15న నిర్వహించే మాలల మహాగర్జన విజయవంతం చేయాలని మాల మహానాడు నాయకులు బుధవారం పిలుపున్చిరు.

రావులపాలెం: గుంటూరులో నిర్వహించే మాలల మహాగర్జన ఛలో గుంటూరుకు స్వచ్ఛందంగా మాలలు రావాలని జిల్లా పివి.రావు మాల మహానాడు నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక ఇందిరా కాలనీ కమ్యూనిటీ భవనం లో బుధవారం అంబేద్కర్ వాది చిక్కాల సత్యప్రసాద్, కోనాల అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పాత్రికేయులు సమావేశంలో అఖిల భారత మాల సంఘాల జెఎసి వైస్ ఛైర్మన్ పండు అశోక్ కుమార్, పెయ్యల పరశురాముడు, నాతి శ్రీనివాస్, జక్కల అరుణ్ కుమార్, గుమ్మాపు వరప్రసాద్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ఈనెల 15న మాలల మహా గర్జన ఛలో గుంటూరు పిలుపుతో పార్టీలకు అతీతంగా అందరూ విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ

కె.గంగవరం: సింహగర్జన సభ విజయవంతం చేయాలని, ముద్రించిన పోస్టర్లను బుధవారం కె.గంగవరం మండలంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాల మహానాడు నాయకులు ఆవిష్కరించారు. గుంటూరులో ఈ నెల 15న నిర్వహించే కార్యక్రమానికి మండల కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా మాల మహానాడు నాయకులు ఇసుక పట్ల రఘుబాబు, జంగా బాబురావు, పాలమూరు మోహన్ బాబు, రేవు తిరుపతిరావు, తదితరులు హాజరై చలో గుంటూరు మాలల సింహగర్జన కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రామచంద్రపురం నియోజకవర్గ మాలలందరిని సింహ గర్జన సభకు తరలించాలన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు పెట శ్రీనివాస్, కోటి వెంకటరావు, తరపట్ల ఆనందం, రవ్వ భూషణం,. తదితరులు పాల్గొన్నారు.

కె.గంగవరంలో పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

నిందితులను అరెస్ట్ చేయాలని డిమాండ్

ప్రజాశక్తి - అమలాపురం

త మ అక్రమ ఆక్వా కార్యకలాపాలపై పోరాటంచేస్తున్న యువకుడిని గాయపరిచిన నిందితులను అరెస్ట్‌చేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. దాడిలో గాయపడి అమలాపురం ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న చిక్కం వీర దుర్గా ప్రసాద్‌ను బుధవారం వారు పరామర్శించారు. ఉప్పలగుప్తం మండలం సన్నవిల్లి గ్రామంలో 15 సంవత్సరాలుగా గ్రామాన్ని కలుషితం చేస్తున్న అక్రమ ఆక్వా చెరువులకు వ్యతిరేకంగా గ్రామస్తుల అందరి మద్దతుతో సన్నవిల్లి గ్రామ యువకుడు చిక్కం వీర దుర్గాప్రసాద్ పోరాటం చేస్తున్నాడు. తమ అక్రమ కార్యకలాపాలకు అడ్డువస్తున్నాడని నేపంతో దౌర్జన్యంగా నిర్బంధించి దాడి చేసిన ఆక్వా మాఫియా నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని బహుజన సమాజ్ పార్టీ అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పొలమూరి మోహన్‌బాబు, పిడిఎస్‌యు విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రేవు తిరుపతిరావు లు డిమాండ్ చేశారు. దాడి సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంఘటనపై ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ న్యాయపోరాటం చేస్తున్న చిక్కం వీర దుర్గాప్రసాద్ పై దాడి చేసిన నిందితులపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని అక్రమార్కుల కు వత్తాసు పలుకుతున్న మత్స్య శాఖ అధికారులపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని సన్నవిల్లి గ్రామాన్ని ఆక్వా కాలుష్యం నుండి రక్షించాలని బాధితుడు కు మెరుగైన వైద్యం అందించాలని వారు డిమాండ్ చేశారు.

పాత్రికేయులపై దాడికి ఖండన

ప్రజాశక్తి - అంబాజీపేట

సినీనటుడు ఇంట్లో వివాదాలకు సంబంధించి కవరేజ్ కి వెళ్లిన పాత్రికేయులపై సినీ నటుడు మోహన్ బాబు దాడి హేయమైన చర్యగా అంబాజీపేట జర్నలిస్ట్ అసోసియేషన్ సభ్యులు తీవ్రంగా ఖండించారు. పాత్రికేయులంతా బుధవారం అంబాజీపేట మెయిన్ రోడ్ లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఎపి వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి మట్టపర్తి శ్రీనివాస్, అంబాజీపేట జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు పళ్ళ సూర్య ప్రకాశరావు, మాజీ అధ్యక్షులు మద్దింశెట్టి శ్రీనివాస్, మట్టపర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక పాత్రికేయులు అంబాజీపేట చౌరస్తా నుంచి పోలీస్ స్టేషన్ వరకు ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఎస్ఐ కె.చిరంజీవికి డిమాండ్ లతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. తిరిగి ప్రదర్శనగా బయలుదేరి తహశీల్దార్ జె.వెంకటేశ్వరి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు సీ.ఎన్.మూర్తి,ఎమ్.వి. దుర్గాప్రసాద్, కోన సత్తిబాబు, గుత్తుల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు

కార్టూ'నిజం'



గర్భిణులు, చిన్నారులకు వైద్య సేవలు

మాచవరం సచివాలయ పరిధిలో గర్భిణులకు వైద్య సేవలు

ప్రజాశక్తి - అంబాజీపేట

అంబాజీపేట పిహెచ్‌సి ఆధ్వర్యంలో గర్భిణులకు, చిన్నారులకు బుధవారం వైద్యసేవలు అందించారు. బుధవారం మాచవరం-4 సచి వాల య పరిధిలో గర్భిణులకు టిటి-1, టిటి-2 డోస్ లు, 10 నుంచి 16 ఏళ్ల లోపు పిల్లలకు టీకాలు, ఇంజక్షన్, ఐదేళ్ల లోపు పిల్లలకు ఓరల్ పోలియో వ్యాక్సిన్ వేశామని పిహెచ్‌సి సిహెచ్ఒ బి.అప్పారావు, తెలిపారు. చిన్నారులకు ఇసిజి, టీకాలు, కామెర్లు రాకుండా హెచ్ ఇపిబిలు, నీళ్ల విరేచనాలు రాకుండా రోటా వైరస్, తట్టు, తదితర వ్యాక్సిన్ వేశామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎమ్‌లు, ఎమ్ఎల్‌హెచ్‌పిలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఉడిమూడి హైస్కూల్లో భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ ప్రసాద్

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన అధికారులు

ప్రజాశక్తి - పి.గన్నవరం

ఉడిమూడి హైస్కూల్ ను బుధవారం ఎంపిడిఒ కెవి.ప్రసాద్, ఇఒపి ఆర్‌డి ఉమామహేశ్వరరావు సందర్శించారు. మధ్యాహ్నం భోజనం పరిశీలించి మిడ్డే మీల్స్ వర్కర్లకు పలు సూచనలు చేశారు. స్కూల్ పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

వివరాలు తెలుపుతున్న కార్యదర్శి సాయిప్రసాద్

వాటర్ ట్యాంక్ నిర్మాణానికి తీర్మానం

ప్రజాశక్తి - ఆలమూరు

మోదుకూరు, గుమ్మిలేరు పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు పెంటపాటి శ్యామల, గుణ్ణం రాంబాబు అ ధ్యక్షతన ఒహెచ్ఎస్ఆర్ ట్యాంక్ నిర్మాణానికి స్థల ఆమోదం కొరకు గ్రామ సభల కార్యదర్శి కె.సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ విషయంపై తీర్మానించారు. సాయిప్రసాద్ మాట్లాడుతూ గుమ్మిలేరు గ్రామస్తులకు నీటి సరఫరా కొరకు వాటర్ ట్యాంకు మంజూరైనట్లు తెలిపారు. ట్యాంకు నిర్మాణానికి అనువైన స్థలం మోదుకూరు పంచాయతీ పరిధిలో ఉన్నందున రెండు గ్రామ సభలను తీర్మానాలు చేసి స్థలం నిర్ణయించినట్లు తెలిపారు. ఇందుకు 3 సెంట్ల స్థలాన్ని కేటాయించారన్నారు. ఈ మేరకు రెండు పంచాయతీల సభ్యులు ఆమో దం తెలిపారన్నారు. కార్యక్రమంలో గ్రేడ్-5 సెక్రెటరీ పద్మావతి, సచివాలయ సిబ్బంది ఉన్నారు

యెంట్రికోన ఉప సర్పంచ్ రాజీనామా

ప్రజాశక్తి - అల్లవరం

యెంట్రికోన ఉప సర్పంచ్ పదవికి కన్నిపాముల శ్రీలత బుధవారం రాజీనామా చేశారు.ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఒ బి.యెష్ణ మోహన్‌కు రాజీనామా పత్రాన్ని స్వయంగా అందజేశారు. వ్యక్తి గత కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు ఆమె తెలిపారు .

ప్రజాశక్తి
www.prajasakti.com

దాళ్వా సాగుకు రైతుల సన్నద్ధత

- మొదలైన దమ్ములు
- పెరిగిన కూలి, ఎరువులు, పురుగు మందుల ధరలు

పెట్టుబడులు పెరిగిపోతున్నాయి

పెట్టుబడులు పెరిగిపోవడంతో వ్యవసాయం లాభసాటిగా లేదు. ప్రతి ఏటా నష్టాలు చవిచూడవలసి వస్తుంది. గతంలో రూ.300 ఉన్న మహిళ కూలి ధర నేడు రూ.600 చేరింది. మగవారికి గతంలో రూ.400 ఉండే కూలి నేడు రూ.800 పైగా చెల్లించాల్సి వస్తోంది.దీంతో పెట్టుబడులు పెరిగిపోయి నష్టాలు వస్తున్నాయి. వేసవిలో సకాలంలో సాగు నీటి సరఫరా రైతులకు సక్రమంగా అందేలా చూడాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

-కోలా నాగేశ్వరరావు రైతు, ఎర్ర పోతవరం

ప్రజాశక్తి - రామచంద్రపురం

తొలకరి పంట చేతికిందని వెంటనే రైతులు దాళ్వా సాగుకు సిద్ధమయ్యారు. ప్రకృతి వైపరీత్యాలకు, పెరిగిన కూలి ధరలు, పెట్టుబడులు, ఎరువులు పురుగు మందులు ధరలు పెరిగినప్పటికీ తాను నమ్ముకున్న వ్యవసాయాన్ని రైతులు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో దాళ్వా పంటకు దమ్ములను రైతులు ప్రారంభించారు. డిసెంబర్ నెలలు పూర్తి చేయాలని సంకల్పంతో రైతులు వడివడిగా పంట దమ్ములు చేస్తున్నారు. అధిక శాతం రైతులు రెండో పంటకు వెదజల్లే పద్ధతులు ఎంచుకుంటున్నారు. పెరిగిన కూలి ధరలకు, పెట్టుబడులు అధికం కావడంతో రైతన్నలు 90 శాతం వెదజల్లే పద్ధతిని కొనసాగిస్తున్నారు. ఇక గత మూడేళ్లుగా ఎరువులు ధరలు రోజురోజుకు పెరుగుతూ వస్తున్నాయి. డిఎ పి రూ. 1400 వరకు ధర పలుకుతోంది. యూరియా ధర బయట మార్కెట్లో సుమారు రూ.300 వరకు ధర పలుకుతోంది. వీటితో పాటుగా పురుగుమందుల ధరలు మరింత దారుణంగా పెరిగాయి. పురుగు మందులు రూ.2వేల నుంచి రూ.5వేల వరకు ధరలు పలుకుతున్నాయి. పెరిగిన పెట్టుబడులతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇక దాళ్వా పంటకు ప్రతి యేటా సాగునీటి కొరత ఏర్పడుతోంది. ఈ ఏడాది సాగు నీటి కొరత లేకుండా చూడాలని రైతన్నలు అధికారులకు ప్రజాప్రతి నిధులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

వాతావరణంలో మార్పులతో రైతుల్లో ఆందోళన

మామిడికుదురు: అల్పపీడన ప్రభావంతో బుధవారం మబ్బుల వాతావరణంతో రైతులు ఆందోళన చెందుతున్నారు గెద్దాడ, ఈదరాడ,నగరం, మామిడికుదురు, లూటుకుర్రు తదితర గ్రామాలలో వరి పంట పనలపై ఉంది. ఈ నేపథ్యంలో ఆకాశం మేఘావృతమై జల్లులు పడటంతో రైతు ఆందోళనకు గురిచేస్తుంది వాతావరణం మార్పుల నేపథ్యంలో వర్షాలు కురిస్తే నష్టపోయే పరిస్థితులు నెలకొంటాయని రైతులు కలవర పడుతున్నారు.

మొదలైన దాళ్వా పంట దమ్ములు

పురుగు మందుల ధరలు నియంత్రించాలి

పెరుగుతున్న పురుగు మందుల ధరలను నియంత్రించాలి. రోజురోజుకూ పంటలకు పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోవడంతో ఆందోళన చెందుతున్నాం. కౌలు రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి. సకాలంలో కౌలు రైతులకు రుణాలు అందజేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. పంట కాలువలను ఆధునికీకరించాలని లేదంటే దాళ్వా రైతులకు సాగునీరు సక్రమంగా అందే పరిస్థితి లేదు.

-ఇళ్ల సూర్యనారాయణ, కౌలు రైతు శివల

నేరాలు ఘోరాలు

400 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో బుధవారం నిర్వహించిన దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ సిఐ అర్జునరావు తెలిపారు. సుబ్బయ్యమ్మ పేటలో నిర్వహించిన దాడుల్లో బెల్లపు ఊట ధ్వంసం చేశామని, చంద్రమాంపల్లి గ్రామంలో నిర్వహించిన దాడుల్లో అక్రమంగా మద్యాన్ని అమ్ముతున్న వ్యక్తి నుంచి 7 మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని, అతనిపై కేసు నమోదు చేశామన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ చిట్టిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి - రామచంద్రపురం

ద్రాక్షారమం - యానాం మెయిన్ రోడ్డులో బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు గాయపడ్డారు. యానాం వైపు నుంచి వస్తున్న టాక్సీ ద్రాక్షారం వైపు నుంచి వెళుతున్న మోటార్ సైకిల్ ఢీకొన్నాయి. ప్రమాదంలో కోరంగి కి చెందిన ఈత మణిదీప్, అతను స్నేహితుడు ఆకాశ్ లు గాయపడ్డారు. వీరిని చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో తరలించారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ద్రాక్షారామ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లారీ కిందపడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి - చాగల్లు

లారీ కిందపడి వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన చాగల్లులో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఊనగట్లకు చెందిన బుర్రా బాలకృష్ణ తాపీ మేస్త్రీగా జీవనం సాగిస్తున్నాడు. పని నిమిత్తం బైకుపై బుధవారం సాయంత్రం చాగల్లు వెళ్లాడు. జూనియర్ కాలేజీ సమీపానికి వచ్చే సరికి పంగిడి నుంచి నిడదవోలు వైపు వెళ్తున్న లారీ అతన్ని ఢీకొంది. ఈ ప్రమాదంలో బాలకృష్ణ(32) లారీ టైర్ల కిందపడిపోవడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం నిడదవోలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని చాగల్లు పోలీసులు తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో జరిమానా

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాజమహేంద్రవరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో 9 మంది నిందితులకు రూ.85వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి బుధవారం తీర్పు నిచ్చారు. ఎస్పి ఆదేశాల మేరకు నగరంలో రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా వాహన తనిఖీలు చేపట్టామని ట్రాఫిక్ డిఎస్పి ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 9 మందిని కోర్టులో హాజరు పరచగా 8 మందికి ఒక్కొక్కరికి రూ.10వేలు, మరొక నిందితునికి రూ.5వేలు జరిమానా విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ తీర్పునిచ్చారని తెలిపారు.

దగ్ధమవుతున్న బైకు

ఎలక్ట్రికల్ బైక్ దగ్ధం

ప్రజాశక్తి - రాజానగరం

బ్యాటరీ నుంచి మంటలు రావడంతో ఎలక్ట్రికల్ బైక్ దగ్ధమైంది. ఈ ఘటన రాజానగరం మండలం చక్రద్వారబంధంలో బుధవారం జరిగింది. మంటలను సకాలంలో గుర్తించడంతో యజమానికి ప్రాణాపాయం తప్పింది. గ్రామానికి చెందిన చిక్కాల రాఘవ ఏడాది క్రితం ఎలక్ట్రికల్ బైకును కొనుగోలు చేశాడు. బుధవారం సాయంత్రం పొలానికి వెళుతుండగా మోటారు సైకిల్ సీటు కింద ఉన్న బ్యాటరీ నుండి చిన్నగా శబ్దాలు రావడం గమనించాడు. వెంటనే మోటారు సైకిల్‌ను పక్కకు ఆపి సీటు పైకి లేపడంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించి వాహనం మెత్తం కాలిబూడిదైయింది.

సుస్మితను అభినందిస్తున్న హెచ్ఎం తదితరులు

రాష్ట్ర స్థాయి పోటీలకు సుస్మిత ఎంపిక

ప్రజాశక్తి - బిక్కవోలు

పందలపాక శ్రీ పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థిని వైరాల సుస్మిత అండర్-19 రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైందని హెచ్ఎం చీర్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు. శుక్రవారం నుంచి తిరుపతిలో జరిగే రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీల్లో సుస్మిత పాల్గొంటుందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కోనాల సత్తిరాజు, వ్యాయామ ఉపాధ్యాయులు ద్వారంపూడి యువరాజారెడ్డి సుస్మితను అభినందిచారు.

31లోగా పంటల బీమా ప్రీమియం చెల్లించాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనకు సంబంధించి ప్రీమియం ఈ నెల 31లోగా చెల్లించుకోవాలని ఎఒ ఎం.విశ్వాసరావు తెలిపారు. వరి పంటకు ఎకరాకు రూ.630, హెక్టారుకు రూ.1,575 చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ బీమా వల్ల ప్రకృతి విపత్తుల సమయంలో పంటకు నష్టం వాటిల్లితే పరిహారం పొందే వీలుంటుందన్నారు. బీమా మొత్తంపై 1.5 శాతం నష్టపరిహారం పొందే అవకాశం ఉంటుందన్నారు. ఆధార్ కార్డు, బ్యాంకు ఎకౌంటు జిరాక్స్ కాపీలతో మీసేవ, రైతు సేవా కేంద్రం, కామన్ సర్వీస్ సెంటర్లలో చెల్లించొచ్చన్నారు. స్మార్ట్ ఫోన్ ద్వారా చెల్లించేవారు క్రాప్ ఇన్సూరెన్స్ యాప్‌లో ప్రీమియం సొమ్ము చెల్లించ వచ్చన్నారు.

జాతీయ రహదారిని ఆధునికీకరించాలి

డిసిసి అధ్యక్షుడు చిట్టిబాబు ఆధ్వర్యంలో పార్టీ శ్రేణుల ధర్నా

ప్రజాశక్తి -మామిడికుదురు

పాశర్లపూడిలో హైవే రోడ్డులో రెండు కిలోమీటర్ల మేర రోడ్డు గోతులతో అధ్వానంగా ఉంది. నాలుగు నెలల క్రితం తవ్వి వదిలేసిన రోడ్డును ఆధునికీకరించాలని డిసిసి అధ్యక్షుడు కొండేటి చిట్టిబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బుధవారం పాశర్లపూడి సెంటర్లో రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. సామాన్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, కూటమి ప్రభుత్వం వెంటనే రోడ్లు వేయాలని చిట్టిబాబు జాతీయ రహదారి అధికారులకు విన్నవించారు. ఈ ధర్నా లో పిసిసి ఉపాధ్యక్షులు కొత్తూరు శ్రీను, మండల శాఖ అధ్యక్షులు అప్పన శ్రీ రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహమ్మద్ ఆరిఫ్, పిసిసి సభ్యులు మాచవరపు శివనారాయణ,. అమలాపురం నియోజకవర్గం కోఆర్డినేటర్ అయితా బత్తుల సుభాషిణి, చిట్యాల జోగేశ్వరరావు, నీతిపూడి బాలసత్యనారాయణ, గెడ్డం వెంకటేశ్వరరావు, కొండేటి వెంకటేశ్వరరావు, స్టాలిన్ బాబు, బొంతు రాజేంద్రప్రసాద్, అయితా బత్తుల కుమార్ సింగ్, వానరాశి దొరబాబు, నిమ్మకాయల త్రిమూర్తులు, సాకే రాజు, బొంతు గంగాజలం తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పాశర్లపూడి సెంటర్‌లో డిసిసి అధ్యక్షుడు చిట్టిబాబు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణుల ధర్నా

తీరంలో అలల జోరు

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడనంతో బుధవారం నుంచి ఉప్పాడ సము ద్ర తీరంలో ఒక మీటర్ ఎత్తున అలలు ఉవ్వెత్తిన ఎగిసిపడుతు న్నాయి. దీంతో మత్స్య కారులు వేటను నిలిపివేశారు. బోట్లను అమీనాబాద్ తీరం వద్ద లంగరు వేశారు. వేత విరామం తరువాత వరుసగా వస్తున్న తుపానుల వల్ల వేట లేక ఇబ్బందులను ఎదుర్కొం టున్నామని మత్స్యకారులు ఆవేదన వ్యక్తం చేశారు. అలలు ఎగసి పడటంతో బీచ్‌రోడ్డులో వాహదారులు ఇబ్బందులు పడ్డారు.



ఉప్పాడ తీరంలో అల్లకొల్లాలంగా సముద్రం

'సాగునీటి' ఎన్నికల్లో ఐక్యంగా పనిచేయాలి

ప్రజాశక్తి - ముమ్మిడివరం

సాగునీటి సంఘాలకు జరిగే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కూటమి నేతలు ఐక్యంగా పని చేయాలని ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు అన్నారు. నగర పంచా ,యతీ పరిధిలోని స్థానిక పార్టీ కార్యాలయం నందు మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం నాయకులు కార్యకర్తల తో సమావేశం నిర్వహించారు. సుబ్బరాజు మాట్లాడుతూ ఈ నెల 24న జరిగే సాగు నీటి సంఘం అధ్యక్ష డైరెక్టర్ల ను గెలిపించుకునే విధంగా కూటమి నేతలు ఐక్యంగా పని చేయాలన్నారు. వర్గ విభేదాలకు తావు లేకుండా సమన్వయము తో కలిసి కట్టుగా పని చేసి డైరెక్టర్లను గెలిపించు కోవాలని సూచించారు. కార్యక్రమం లో చెల్లి అశోక్, గుత్తుల సాయి, గొలకోటి దొరబాబు, దొమ్మేటీ రమణ కుమార్, చిక్కాల అంజిబాబు, గొలపల్లి గోపి అడబాల సతీష్ కుమార్ పాల్గొన్నారు.

లాప్‌ట్యాప్ గెలుచుకున్న విద్యార్థులకు అభినందనలు

క్విజ్ పోటీల్లో 'ఆదిత్య' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - అమలాపురం

జిల్లాలో ఇటీవల నిర్వహించిన రిలయన్స్ ధీరుభాయ్ అంబానీ క్విజ్ పోటీల్లో వరసగా మూడవసారి అమలాపురం ఆదిత్య పాఠశాల గొల్లగూడెం విద్యార్థులు లోహిత్, అక్బర్ లు ప్రథమ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా వారు ల్యాప్‌ట్యాప్‌ల కైవసం చేసుకున్నారు. వరసగా మూడు సంవత్సరాల నుంచి ఆదిత్య పాఠశాల గొల్లగూడెం విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచినందుకు విద్యార్థులను ప్రత్యేకంగా ఆదిత్య సంస్థల ఛైర్మెన్ ఎన్.శేషారెడ్డి, డైరెక్టర్ ఎన్.శృతిరెడ్డి, ప్రిన్సిపల్ కె. లక్ష్మీదేవి అభినందించారు. ఇలాంటి విజయాలు మరిన్ని సాధించాలన్నారు.

రాజోలు సివిల్ కోర్టు అదనపు ఎజిపిగా చంద్రశేఖర్

ప్రజాశక్తి - రాజోలు

చంద్రశేఖర్

రాజోలు సివిల్ కోర్ట్ ఎజిపిగా అమలాపురం సివిల్ కోర్టులో ఎజిపిగా పని చేస్తున్న వనుము చంద్రశేఖర్‌కు అదనపు బాధ్యతలను అప్పగించారు. ఈమేరకు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు నియమించినట్లు రాజోలు ఎజిపి అయ్యప్ప నాయుడు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటివరకు అదే స్థానంలో పనిచేస్తున్న వైఎస్.అప్పలనాయుడు ఎజిపిగా ఉద్యోగ విరమణ చేయడంతో చంద్రశేఖర్‌కు అదనపు బాధ్యతలను అందజేసినట్లు ఆయన తెలిపారు.

కోటిపల్లి సోమేశ్వర స్వామి ఆదాయం రూ.3.28 లక్షలు

ప్రజాశక్తి - కె.గంగవరం

మండలంలో గల ప్రముఖ శైవక్షేత్రం కోటిపల్లి శ్రీ ఛాయా సోమేశ్వర స్వామి ఆలయ హుండీల లెక్కింపు ద్వారా రూ.3,28,827 సమకూరినట్లు ఇఒ జొన్నడ భీమశంకరం తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆలయంలోని హుండీలను లెక్కించారు. గత ఏడాది కంటే రూ.41 వేల ఆదాయం అధికంగా వచ్చినట్లు ఇఒ వివరించారు. కార్యక్రమంలో దేవస్థానం ఇన్‌స్పెక్టర్ ఆర్.బాలాజీ ప్రసాద్, ఇఒ జె.భీమ శంకరం, టిడిపి నాయకులు పప్పుల సాయిబాబు, సుభాష్ సేవాసమితి సభ్యులు, గ్రామ పెద్దలు లెక్కింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సోమేశ్వరాలయంలో హుండీల లెక్కింపు

ఘనంగా విజయదుర్గమ్మ తీర్థం

ప్రజాశక్తి - ఆలమూరు

బడుగువానిలంక విజయ దుర్గమ్మ వారి తీర్థ మహోత్సవం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. కూటమి నాయకులు పాలూరి గోవిందరాజు, దూలం రాంబాబు, పడాల అమ్మిరాజు తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. కడియం, ఆత్రేయపురం, రావులపాలెం మండలాలకు చెందిన రైతులు ఈ తీర్థ మహోత్సవానికి వచ్చి అమ్మవారికి మొక్కులు తీర్చుకున్నారు. యాత్రికులకు అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ వారు ఏర్పాట్లు చేశారు. ఆలయ పరిసరాలలో విద్యుత్ అలంకరణతో తీర్చి దిద్దారు. అలాగే పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా సిఐ సిహెచ్.విద్యాసాగర్, ఎస్ఐ ఎం.అశోక్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

ఆలయం వద్ద యాత్రికులు, నాయకులు

వీవర్స్ సొసైటీని సందర్శించిన కేంద్ర బృందం

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణంలో చేనేత సహకార సంఘాన్ని బుధవారం కేంద్ర బృందం సందర్శించింది. వన్ డిస్ట్రిక్ట్-వన్ ప్రోడక్ట్ స్కీంలో దరఖాస్తు చేసుకున్న చేనేత సహకార సంఘాల పరిశీలనలో భాగంగా ఢిల్లీకి చెందిన కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ డిపిఐఐటి విభాగానికి చెందిన అస్మిన్ కౌర్, నిషికేత్ మిట్టల్, చేనేత జౌళి శాఖ అధికారుల బృందం సొసైటీని సందర్శించి పరిశీలించారు. చేనేత సొసైటీ ద్వారా ఉత్పత్తి జరుగుతున్న వస్త్రాలను, సొసైటీ వనరులు, టర్నోవర్, సాధించిన విజయాలు, ఇతర ప్రాంతాలకు వస్త్రాల అమ్మకాలు తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రస్తుత చేనేత రంగంలో ఆర్థిక స్థితిగతులు, పొందుతున్న వేతనాలు, యువత చేనేత రంగంలోకి రాకపోవడానికి కారణాలను కార్మికులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రోడక్ట్ కు ఈ సొసైటీ ఎంపిక అయితే అంతర్జాతీయంగా బ్రాండ్ క్రియేట్ చేసి వస్త్ర ఉత్పత్తులు జరిపేందుకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు. ఇండియన్ ఇంటర్నేషనల్ ట్రేడ్ పెయిర్(ఐఐటిఎఫ్) వంటి వాటిల్లో ఈ చేనేత ఉత్పత్తులు అమ్మకాలకు వీలు కల్పించబడు తుందన్నారు. ఈ సొసైటీ పరిధిలోని చేనేత కార్మికులకు చేనేతలోని ఆధునిక, సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ ఇస్తాం'న్నారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ రీజనల్ డైరెక్టర్ ధనంజయరావు, జిల్లా అసిస్టెంట్ డైరెక్టర్ పెద్దిరాజు, చేనేత సహకార సంఘం పర్సన్ ఇన్‌ఛార్జ్ ఫణిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో వసతుల కల్పనకు చర్యలు

ప్రజాశక్తి - కొత్తపేట

కొత్తపేట ప్రభుత్వ ఆసుపత్రిలో వసతుల కల్పనకు చర్యలు చేపడతామని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. ఆయన బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన స్కానింగ్, ఎక్స్ రే పరికరాలను ప్రారంభించారు. ఆసుపత్రి ఆవరణలో పరిస్థితులను పరిశీలించిన ఆయన తీసుకోవాల్సిన చర్యలపై ఆరా తీశారు. ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న పిచ్చి మొక్కలను, ఇతర వ్యర్థాలను శుభ్రం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. డ్రయినేజీ వ్యవస్థను పరిశీలించారు. రోగులు ఉన్న వార్డులలో పరిశుభ్రతను పరిశీలించి అక్కడ ఉన్న రోగులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. వైద్య సహాయం అందటం పైనా,సిబ్బంది సేవలపైనా ఆరా తీశారు. సమీక్షా సమావేశం అనంతరం సత్యానందరావు మాట్లాడుతూ తక్షణ వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తానని వైద్యుల కొరతను తీర్చేందుకు కృషి చేస్తానని చెప్పారు. కార్యక్రమం లో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు, పాలూరి సత్యానందం, వాసంశెట్టి సత్యనారాయణ, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

సమీక్ష సమావేశం నిర్వహిస్తున్న ఎంఎల్ఎ బండారు సత్యానందరావు

21న జడ్‌పి సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - కాకినాడ

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 21వ తేదీన నిర్వహించనున్నట్లు జడ్‌పి సిఇఒ వివిఎస్.లక్ష్మణరావు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. స్థాయి సంఘా లు 1 నుంచి 7 వరకూ జరుగుతాయని వెల్లడించారు. పంచాయతీరాజ్ చట్టంలోని నిబం ధనలకు లోబడి జడ్‌పి సమావేశం, స్థాయి సంఘాల సమావేశం జరుగుతుందన్నారు. కావున ప్రజా ప్రతినిధులు, సంబంధిత స్థాయి సంఘాల సభ్యులు, అధికారులు విధిగా 21వ తేదీ ఉదయం 10.30 గంటలకు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

జేడిపిక్కల కార్మికులకు పలువురి మద్దతు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మూసివేసిన చిన్నింపేట జీడి పిక్కల ఫ్యాక్టరీని తెరిపించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు చేపట్టిన ఆందోళనకు పలువురు మద్దతు తెలిపారు. బుధవారం ఫ్యాక్టరీ వద్ద ఆందోళన చేస్తున్న కార్మికులను ఏఐసిసిటియు రాష్ట్ర కార్యదర్శి గొడుగు సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మాదేపల్లి సత్యానందరావు కలిసి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ కూటమి ప్రభుత్వం కొత్త పరిశ్రమలు తీసుకొచ్చి లక్షలాది మందికి ఉపాధి కల్పి స్తామని గొప్పలు చెప్పుకోవడం మాని మూసి వేసిన ఫ్యాక్టరీలను తెరిపించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఐక్య పోరాటాల ద్వారానే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ప్రభుత్వం, యాజమాన్యం కార్మికులతో వెంటనే చర్చించి తగు పరిష్కా రం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు రొంగల ఈశ్వరరావు, ప్రగతిశీల మహిళా సంఘం నాయకురాలు శీలం అప్పలరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పన కోటేశ్వర రావు, ధర్నాలకోట శ్రీను కార్మికులు పాల్గొన్నారు.

పంట కాలువ వద్ద పశు కళేబరం

ప్రజాశక్తి - రామచంద్రపురం

మండలంలోని ఎర్ర పోతవరం పంట కాలువలో బుధవారం గేదె కళేబరం కొట్టుకు వచ్చింది. ఇది పంట కాలువ లాకులు వద్ద అడ్డుపడటంతో నీటి ప్రవాహానికి అడ్డుపడింది. దీంతో ఇరిగేషన్ అధికారులు దీని తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారు. గేదె కళేబరం లాక్కుల్లో అడ్డుపడితే పంట కాలువలో నీటి ప్రవాహానికి అడ్డుపడి రైతులు ఇక్కట్లకు గురి అవుతారని ఇరిగేషన్ ఎఇ సుజాత తెలిపారు. పంట కాలువల వెంబడి పశుకళేబరాలు, వివిధ రకాల వ్యర్థాలు కాలువలో పడేస్తున్నారని దీంతో పంట కాలువలకు నీటి ప్రవాహానికి అడ్డు తగిలి రైతులు ఎక్కడ గురవుతున్నారని ఆమె తెలిపారు. ప్రజలంతా ఈ విధానానికి స్వస్తి చెప్పాలని పంట కాలువల్లో వ్యర్థాలు వల్ల పంట పొలాలకు వెళ్లే నీటి ప్రవాహానికి ఏర్పడుతుందని ఆమె వివరించారు.

ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

ప్రజాశక్తి - సామర్లకోట

ప్రకృతి వ్యవసాయం రైతులకు లాభదాయకమని వ్యవసాయ శాఖ జెడి ఎన్.విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం స్థానిక టిటిడిసి శిక్షణా కేంద్రంలో ప్రకృతి వ్యవసాయంపై వ్యవసాయ శాఖ సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయంలో భాగంగా ఆర్‌డిఎస్ కిట్లు, కషాయాలు తయారీ విధానం, ఎ గ్రేడ్ మోడల్, ఎటిఎం మోడల్, ఎన్‌బిఎం షాపుల ఏర్పాటు, ఘన, ద్రవ జీవామృతాల తయారీ విధానంపై ప్రయో గాత్మక శిక్షణ ఇచ్చారు. రబి సీజన్‌కు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై విజయ్‌కుమార్ దిశా నిర్దేశం చేశారు. ప్రకృతి వ్యవసాయం చేసిన రైతులు వివరాలు ఈ క్రాప్ విధానంలో నమోదు కావాలన్నారు. కార్యక్రమంలో ఎపిసిఎన్ ఎఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ జె.ఇలియాజర్, తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్లతో ఎంపిడిఒ సమావేశం

ప్రజాశక్తి - అల్లవరం

ఉపాధి హామీ చట్టం ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బందితో ఎంపిడిఒ బి.కష్ణమోహన్ మండలం కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడిఒ బి.కష్ణ మోహన్ మాట్లాడుతూ ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్న వారందరికీ బ్యాంకు లేదా పోస్ట్ ఆఫీస్ ఖాతాతో పాటు ఆ ఖాతా ఎన్‌పిసిఐకు లింక్ అయ్యేలా చూడాలన్నారు. లేకుంటే వేతనాలు జమ అవ్వక పేదలు ఇబ్బంది పడే అవకాశం ఉందని తెలిపారు. రికార్డులు అన్నీ అప్డేట్ చేయాలని ఫీల్డ్ అసిస్టెంట్లు నిత్యం గ్రామ పంచాయతీ కి హాజరు అవ్వాలని ఆదేశించారు .ఈ సమావేశంలో ఎపిఒ శ్రీను బాబు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

N.M.E.S COLLEGE OF EDUCATION
(Approved by NCTE & Affiliated to Adikavi Nannaya University, Rajahmundry)
Ramesampeta, Anuru Road, Peddapuram Mandal Kakinada Disrict 533437 A.P.
Phone : 9440402405 Website : www.nmecepdp.org

ADMISSION IN TO B.Ed "B" CATEGORY & "A" CATEGORY SPOT SEATS

Applications are invited from the eligible candidates for B.Ed. course under management Quota & Spot admission for the academic year 2024-25.
College Status : Non Minority
Intake : 50
College Vacancy Position
Categegory A left over seats (Spot) : 38+5 (EWS)
Category B Seats Management Quota : 12
Eligibility : Bachelor Degree or P.G. with 50% Marks for OC, and 40% for BC, SC, ST with or without Edcet-2023, Xerox copies SSC, Intermediate Marks, Degree or P.G. Marks list, O.D'S, Study certificates (from 10th to Degree) and caste certificate, T.C. should be submitted to the college office by personally between 10A.M. to 4 P.M. on or before 13-12-2024

Cell : 9849063618
9440402405

Smt. Kanikella Manjula, M.Sc., M.Ed
Secretary & Correspondent
Date : 07-12-2024

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

నా క్లయింట్ సరిపెల్ల వెంకట సూర్యనారాయణ రాజు అనే సందీప్ S/oవెంకట సుబ్బరాజు, డో.నెం:2-15, పోతుకుర్రు గ్రామం , అయినవిల్లి మండలం , డాక్టర్ బి.ఆర్ .అంబేద్కర్ కోనసీమ జిల్లా వారి సంజాయిషీ యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ పేరున పోతుకుర్రులోఉన్న వ్యవసాయ భూమి సంబంధించిన **09-06-2016** వ తేదీన ముమ్మిడివరం ఎస్.ఆర్.ఓ లో రిజిస్టర్ కాబడిన ఒరిజినల్ గిఫ్ట్ సెటిల్మెంట్ డీడ్ దస్తావేజులు పడిపోయినవి. 1) డాక్యుమెంట్ నెంబర్ 3534/2016 రి.సర్వే నెం 119 లో ఏ 2.20 సెంట్లు 2) డాక్యుమెంట్ నెంబర్ 3535/2016 రి.సర్వే నెం 138/17 లో ఏ 0.46 సెంట్లు,139/1 లో ఏ 1.58 సెంట్లు వెరసి ఏ 2.04 సెంట్లు కు సంబంధించిన ఒరిజినల్ గిఫ్ట్ సెటిల్మెంట్ డీడ్ దస్తావేజులు పడిపోయినవి. **23-09-2024** తేదీన మా క్లయింట్ పోతుకుర్రు వారి ఇంటి వద్ద నుండి అయినవిల్లికి ఆటోలో ప్రయాణిస్తుండగా మార్గ మధ్యలో దస్తావేజులు పడిపోయినవి. సదరు రెండు ఒరిజినల్ దస్తావేజులు ఎంత వెతికినప్పటికీ దొరకలేదు. కాబట్టి మా క్లయింట్ కు సంబంధించిన ఒరిజినల్ దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల మాకు అందజేయవలసిందిగా కోరుచున్నాను.

ఇట్లు
టి. శాంతి కమల
న్యాయవాది,అమలాపురం
సెల్ 70136 65313

IN THE HON'BLE COURT OF THE VI ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT : VISAKHAPATNAM O.S.419/2021

Between:
Smt. Pinisetti Rajeswari & Smt. Raparthi Pentamma, Rep. by G.P.A. Holder Sri P. Chandra Mohan ...Plaintiff
And
Smt. Gondesh Vijaya & 6 others ...Defendants

SUIT SUMMONS

To, **Defendant No.4:**
Sri Bonthu Bramananda Rao, S/o. Tatayya, Hindu, aged 54 years, R/at Kothumeraka Village, Pasalapudi, (East Godavari District) Presently Dr. B.R.Ambedkar Konaseema Dist.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for permanent injunction restraining the defendants, their men, agents and henchmen etc., whosoever acts on their behalf from ever interfering with their peaceful possession and enjoyment of the plaint schedule property in any manner whatsoever and the suit stands posted to **27-12-2024** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **27-12-2024** at **10:30 A.M** in the above Court to answer all material questions, failing which the suit will be heard and determined in your absence, exparte as per law.

(By Order of the Hon'ble Court)
SURAMPUDI SRINIVASA RAO,
Advocate
Visakhapatnam, Cell: 9396444445

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
M.V.O.P. No. 57/2019

Between:
Palli Sruti ***...Petitioner***
AND
S.Srinivasa Rao and Others ***...Respondents***

R-4: Bajaj Allianz General Insurance Co. Ltd., Rep. by its Manager, 3rd Floor, Peejay Plaza, VIP Road, Siripuram, Opp: Hotel Tycoon, Visakhapatnam.

పై నెంబరు పిటిషన్‌లో 4వ రెస్పాండెంటు ప్రతివాది అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 24-12-2024 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఎస్.జి.శంకర్
బి.జె.ఎస్.దివాకర్
అడ్వకేట్స్, రాజమండ్రి
రాజమండ్రి
11-11-24

మహారాజశ్రీ 8వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
M.V.O.P.No.449/2021

Between:-
Yedakula Rama Krishna
And
1. Kandrapu Naga Satti Babu,And Others **...Respondents**

R1. Kandrapu Naga Sathi babu, S/o.Demudu, Hindu, Aged 41 years, Driver of the Lorry crime vehicle bearing No. AP 31 TB 1177, Y. B. Patnam Village, Y.B. Agraharam post, (Yerakabhupati Agraharam) H/o. Gannavaram Panchayathi, Nathayaram(M), Vizag Dt., 531 115. VJCJ **...1St Respondents**

పై నంబరు పిటిషన్ 1వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండ ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది.03-01-2025** సం॥రం తేదీ ఉదయం **10.30** ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషన్ మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
G.సతీష్‌కుమార్
G.అంబిక ప్రసాద్
అడ్వకేట్, రాజమండ్రి
రాజమండ్రి
11-12-2024